# స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన ఎస్సీఈఆర్టీ అబ్జర్వర్ మాధవిలత



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** ప్రతీ మండలంలోని ఈ నెల 13న స్కూల్స్ ప్రారంభానికి ముందుగానే ఆయా పాఠశాలలకు పుస్తకాలు సరఫరా చేసి, విద్యార్థులకు పంపిణీ చేశారని ఎస్సీఈఆర్టీ అబ్జర్వర్ మాధవిలత అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతీ విద్యార్థికి స్టూడెంట్స్ కిట్స్ చేరేలా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేసినట్లు అన్నారు. స్టాక్ పాయింట్ కు సంబంధించిన పుస్తకాలు, నోట్ పుస్తకాలు, టైలు, బెల్టు, షూలు, సాక్సులు తదితర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 7వ తరగతికి సంబంధించి ఒక్క పాఠ్యపుస్తకం పంపిణీ కాలేదన్నారు. ఈ నెల 22వ తేదీలోగా 7వ తరగతి పాఠ్యపుస్తకాలతో పాటు, మిగిలిన విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, షూలు, నోట్ పుస్తకాలు, బెల్ట్ లు రెండవ విడత పంపనున్నామన్నారు. అన్ని సబ్జెక్ట్ కు సంబంధించిన టీచర్స్ కాపీ పంపిణీ చేయాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. దాంతో ఆమె స్పందించి త్వరలో పంపుతామని చెప్పారు. ఎంఈఓలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హెచ్ఎం కడలి సాయిరామ్, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,16 జూన్ 2024


# తొలి 5సంతకాలతో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

### - కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఎన్నికల హామీల అమలుపై 'తొలి సంతకాల' తో చంద్రబాబు పాలన ప్రారంభమైందని,తొలి 5 సంతకాలతో ప్రజలకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుజ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**తొలి సంతకం మెగా డిఎస్సీ పైనే :** భావితరాలకు మెరుగైన భవిష్యత్ కోసం పటిష్ఠమైనవిద్యా వ్యవస్థలో భాగంగా ఉపాధ్యాయ నియమకాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. అందులో భాగంగా ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా 'మెగా డీఎస్సీ'ని ప్రకటిస్తూ... మొదటి సంతకం ఆ ఫైలుపైనే చేశారన్నారు.గత తెలుగుదేశంప్రభుత్వంలో 2016లో 8,926 పోస్టులు, 2018లో7,902 పోస్టులు మొత్తం 16,828 డిస్సీలు పోస్టులు ప్రకటించగా నేడు ఒకేసారి ఇన్ని పోస్టులుప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు.యేటాడీస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్ రెడ్డి ఒక్క పోస్టు,ఒక్క క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులు, యువతను మోసగించారు.

**రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు :**నల్ల భూహక్కు చట్టాన్ని అక్టోబర్ 31, 2023 అమలు చేస్తున్నట్లు జీవో నెం.512ను జగన్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిందని, సెప్టెంబర్ 2022 గెజిట్లో, టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్గా 'ఏనీ ఆఫీసర్' అంటే 'ఏ ప్రభుత్వ అధికారి అయినా'అని ఉంటే, అక్టోబర్ 2023లో గెజిట్ సవరించి, 'ఏనీపర్సన్'అంటే 'ఏవ్యక్తి అయినా' గా ఎవరికీ తెలియకుండా గుట్టుచప్పుడుకాకుండా మార్చేశారని జ్యోతుల నవీన్ కుమార్ గుర్తుచేశారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు రెండో సంతకాన్ని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చేశారన్నారు.**మూడో సంతకం పేదల పింఛను రూ.4 వేలు :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు పేదల పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. 2019లోనే చంద్రబాబు పింఛనురూ.2 వేలు చేశారని గుర్తు చేశారు. దీనిని 3వేలకు పెంచుతామనిచెప్పిఅధికారంలోకి వచ్చిన జగన్... 'విడతలవారీ' పాట పాడారు. చంద్రబాబు ఇప్పుడు ఒకే విడతలో రూ. వెయ్యి పెంచడం వలన 66 లక్షలమందికి లబ్ధి చేకూరుతుందన్నారు. మేం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛను అమలుచేస్తామని... ఈ మొత్తాన్ని కూడా కలిపిజూలైలో రూ.7వేలు ఇస్తామని చంద్రబాబు హామీనిచ్చారని, జూలైలో ఈ3నెలల బకాయి 3వేలు, పెరిగిన పింఛను రూ.4వేలు కలిపి మొత్తం 7వేలు అందించేందుకు మూడో సంతకం చేయడంతో వృద్ధుల్లో బోసినవ్వులు విరబూశాయన్నారు.

**నాల్గవసంతకంనైపుణ్యగణన:** రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కళాశాలలు, 1400 డిగ్రీ కళాశాలలు, 267 పాలిటెక్నిక్లు, 516 ఐటీఐలు ఉన్నాయి, వీటి నుంచి ఏటా 44 లక్షల మంది విద్యార్థులు బయటకు వస్తున్నా సరైన నైపుణ్యాలులేకచాలామందినిరుద్యోగులుగానే మిగులుతున్నార న్నారు. వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలాంటి నైపుణ్యాలు అవసరమో నైపుణ్య గణన గుర్తిస్తుంది, పోటీకి అనుగుణంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలాయువతకుశిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సిఫార్సులు చేస్తుంది అని తెలిపారు.నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలకు సంబంధించి యువతలో ఏ మేరకు నైపుణ్యాలు ఉన్నాయో గుర్తిస్తారు. పరిశ్రమల అవసరాలు, యువతకు మధ్య ఉన్న నైపుణ్య అంతరాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాల్గవ సంతకం పెట్టి యువతకు మెరుగైన బాట వేశారన్నారు.

**ఐదో సంతకం 'అన్న' క్యాంటీన్ల పునరుద్ధరణ:**జగన్ రాగానే మూసేసిన 'అన్న క్యాంటీన్ల'ను పునరుద్ధరిస్తూ చంద్రబాబు ఐదో సంతకం చేశారని జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం, అల్పాహారాన్ని రూ.5కే అందించిందని,పేదలు,కూలీలతోపాటువివిధపనులపై పట్టణాల కు వచ్చే ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించారన్నా రు. టీడీపీ ప్రభుత్వానికి బ్రాండ్‌గా నిలిచిన అన్న క్యాంటీన్లను జగన్ రెడ్డి మూసి వేయించారన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి దశలవారీగా మిగిలిన వాటిని అందుబాటులోకి తేవాలని సీఎం చంద్రబాబు ఉత్తర్వులు విడుదల చేశారని తెలిపారు.

## కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలకు పెన్షనర్ల సంఘం శుభాకాంక్షలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ లను శనివారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కాకినాడ సంఘ అధ్యక్షులు ఎం.వి.వీరభద్ర స్వామి, సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు, విశ్రాంత ఆర్ & బి సూపరింటెండెంట్ ఎం.వి. వీరభద్ర స్వామి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధించడం పట్ల అభినందనలు తెలియజేశారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోనూ, కాకినాడ జిల్లాలోనూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కాకినాడ సంఘ అధ్యక్షులు ఎం.వి.వీరభద్ర స్వామి, గౌరవ అధ్యక్షులు జి.అప్పారావు, ప్రత్యేక సలహాదారు రమారాయుడు, జనరల్ శెక్రటరీ యస్.యం. రామారావు, శెక్రటరీ చలపతి రావు, ఆర్గనైజింగ్ శెక్రటరీ జగదీశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఏజెన్సీలో తాబేళ్లు అక్రమ రవాణా



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ లో ఫోక్స్‌పేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న తాబేళ్ల ను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. రామచంద్రపురం నుండి ఒడిస్సా కు తాబేళ్లు అక్రమ రవాణా అవుతుందని వచ్చిన సమాచారం మేరకు రేంజ్ అధికారి తన సిబ్బందితో కారు చెక్ పోస్ట్ వద్ద ఆపేందుకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్ళిపోవడంతో దాన్ని వెంబడించి పట్టుకున్నారు. రంపచోడవరం మండలం సుద్దగొమ్మి గ్రామ సమీపంలో కారు నుండి ఇద్దరు వ్యక్తులు దిగి వెళ్లిపోయారని, ఆ తర్వాత కారును తనిఖీ చేయగా దానిలో 13 గోనెసంచుల్లో సుమారు 397 తాబేళ్లు గుర్తించామని, పట్టుకున్న తాబేళ్లు పాపికొండలు అభయారణ్యంలో సురక్షితమైన ప్రదేశంలో విడిచిపెడతామని డీఎఫ్ఓ నరేంద్రయన్ విలేకరుకు తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో రెండుసార్లు అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లను అటవీశాఖ సిబ్బంది పట్టుకున్నారు.

## మెగా డీఎస్సీపై హర్షం వ్యక్తం చేసిన వైస్ సర్పంచ్ వీరేష్ బాబు



**పెరవలి,మేజర్‌న్యూస్:** నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం నిరుద్యోగులకు ఇచ్చిన హామీప్రకారం మెగాడీఎస్సీ ఫైల్‌పై మొదటిసంతకం చేయటం అభినందనీయమని ముక్కామల గ్రామ ఉపసర్పంచ్ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కాల్దాసి వీరేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు జూలై 15వ తేదీ శనివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా తమ నాయకుడు చంద్రబాబు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటారని దానిలో భాగంగానే 16,347 డీఎస్సీ పోస్టులు భర్తీకి మొదటి సంతకం చేశారని అదేవిధంగా అవ్వ తాతల పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచడం జరిగిందని పెరిగిన పెన్షన్ సొమ్ము జూలై ఒకటో తేదీని ప్రతి ఒక్కరి ఇంటి వద్ద అందజేయడం జరుగుతుందని వీరేష్ బాబు అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా యువతకు 'జాబ్ రావాలన్న.. బాబు రావాలని' ప్రతి ఒక్క కార్యకర్త కోరుకున్నారని అదే నిజమైందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# అధికారులు తమ పనితీరును మార్చుకోవాలి

### -మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు, టిడిపి కౌన్సిలర్ సూరపనేని



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మారింది అందువల్ల అధికారులు తమ పనితీరును మార్చుకోవాలని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు టిడిపి కౌన్సిలర్ సూరపనేని చిన్ని పేర్కొన్నారు. కొవ్వూరు మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగింది. ఒక ఎత్తు అయితే ఇకనుండి మరొక ఎత్తుని పనిచేయవలసి ఉంటుందని అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పట్టణంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అభివృద్ధి పనులు అన్ని విషయాల్లోనూ మార్పు కనిపించాలని ఆయన సూచించారు. నూతనంగా ఎన్నికైన తమ పార్టీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు కొవ్వూరు మున్సిపాలిటీ పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ నేపథ్యంలో తప్పనిసరిగా అధికారులు పనితీరు మార్చుకొని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు ఇప్పటివరకు సచివాలయాలకు వెళ్లి హాజరు నమోదు చేయించుకుంటున్నారని ఇకపై మున్సిపల్ కార్యాలయంలోనే మస్తర్లు తీసుకునే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోవాలన్నారు. మస్తరు విషయమై సచివాలయాలు మున్సిపల్ కార్యాలయం మధ్య సమన్వయం కొరవడిందని అన్నారు. అదేవిధంగా పట్టణం నడిబొడ్డులో ఉన్న బాపూజీ కూరగాయలు మార్కెట్ లో ఉన్న దుకాణాలకు అద్దెలు పెంచే విషయంలో అజెండాలో వచ్చిన విషయంపై మాట్లాడుతూ మార్కెట్లో ఉన్న దుకాణాలను తొలగించి మరింత వెసులుబాటుగా నిర్మించాలని ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వం భావిస్తుందని అందువల్ల ఈ విషయాన్ని దుకాణదారులకు ముందుగా తెలియచేయాలని కోరారు. 22వ వార్డు కౌన్సిలర్ కంటమణిరమేష్ మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభించి మధ్యలో వదిలేసారని ఇ లాంటి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులను కోరారు. అజెండాలోని కొన్ని విషయాలు వాయిదా పడగా మిగిలిన విషయాలను ఆమోదించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# రహదారి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

### -ఎమ్మెల్యేగా మొదటి టెంకాయ కొట్టిన గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరం లోని కెనాల్ రోడ్డు వద్ద నూతనంగా మంజూరైన కేంద్ర రహదారుల అభివృద్ధి (సిఆర్ఎఫ్) నిధులతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ దీర్ఘకాలంగా పి. గన్నవరం లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ఈ మేరకు సిఆర్ఎఫ్ ద్వారా మంజూరైన నిధులు రూ.5 కోట్లతో రాజవరం-పొదలాడ ప్రధాన రహదారి,రూ.8కోట్లతో పి.గన్నవరం నుండి అంబాజీపేట ప్రధాన రహదారి అభివృద్ధి పనులతో పాటు, పోతవరం వద్ద రహదారి కుంగిపోకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తొలిసారి ప్రజా ఉపయోగ రహదారి అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, పి.గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి, మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, వైస్ ఎంపీపీ చెల్లుబోయిన గంగ భవాని, ఎంపీటీసీలు ఉండ్రాజవరపు శాంతకుమారి, కొక్కిరి లక్ష్మి, పులపర్తి చిన్న వెంకటలక్ష్మి, ఆదిమూలం సూర్యనారాయణ, అవనిగడ్డ సత్తిబాబు, పల్లి మోషే, షేక్ దొరబాబు, నెలపూడి దామోదర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, జనసేన మండల అధ్యక్షుడు సాదనాల శ్రీ వెంకట సత్యనారాయణ, నాయకులు సంసాని పెద్దిరాజు, పెచ్చెట్టి ఈశ్వర్, కర్రీ బాబురావు, సుంకర నందు, ఎర్రప్రగఢ గోపి, శేరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రిని కలిసిన టిడిపి నాయకులు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడిఅనిత అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి విచ్చేసిన హోమ్ మంత్రి వంగలపూడి అనితను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్‌రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మంద రాజేష్ తదితరులు కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేను బడికి పోతా

- ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన విద్యా శాఖ
- బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని సూచన



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** బడి ఈడు వచ్చిన పిల్లలు బడిలోనే ఉండాలని గోపాలపురం మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వర రావు అన్నారు. గోపాలపురం విద్యాశాఖ ఆధ్వర్యంలో "నేను బడికి పోతా" పేరుతో ప్రత్యేక డ్రైవ్ ను శనివారం ప్రారంభించారు. బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ పాఠశాలలో చేరేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. విద్యను అభ్యశించడం ద్వారా సమాజంలో విలువ పెరుగుతుందని.. అంతేకాకుండా కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగు పడతాయాని అన్నారు.

ఈనెల 13వ తారీకు నుండి జూలై 12 వ తేదీ వరకు ఆరు రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బాల బాలికలు 100% బడిలో చేర్పించుటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలిక విద్యను ప్రోత్సహించాలని, ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల గోపాలపురం క్యాచ్ మెంట్ ఏరియాలో చినమర్తి వెంకమ్మ పదవ తరగతి డ్రాప్ అవుట్ గా పంగిడి నుంచి మైగ్రేట్ అయినట్లు గుర్తించి, గోపాలపురంలో చేర్పించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సత్యనారాయణ ఉపాధ్యాయులు అమలాపురపు వెంకటేశులు, సీఆర్పీ కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

# టీడీపీ ద్వారానే సంక్షేమ పాలన

### - వృద్ధులకు దాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పాలన రాష్ట్ర ప్రజలందరికి అందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మహాకూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా శనివారం కాకినాడ ఏపీఎస్పీ వద్ద ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, మిఠాయిలను పంచి వారిలో ఒకరికి సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉపాధ్యాయ నియమాకానికి డిఎస్సీ నిర్వహణ, యువతలో ప్రతిభను పెంపొందించేందుకు ఏర్పాటు చేసే కార్యక్రమంకు రూపకల్పన, పేదల కడుపు నింపే అన్న కేంటీన్ల ఏర్పాటు, వృద్ధుల పింఛన్ల పైన పెంపు పైన, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై తొలి సంతకాలు చేసి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. సుమారు 43 ఏళ్ల క్రితం అప్పటి టీడీపీ అధినేత, దివంగత సీఎం ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో 30 రూపాయలతో పింఛను ప్రారంభమై నేడు చంద్రబాబు హయాంలో 4వేలకు చేరడం ఒక్క టీడీపీ సంక్షేమ పాలన వల్లనేనన్నారు. చిత్తుగా ఓడిన మాజీ సీఎం జగన్ వెయ్యి రూపాయలు పెంచడం కోసం ఐదేళ్ల సమయం తీసుకుని పింఛనుదాలను మోసం చేశారని దాసు చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేనల మహాకూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తుందని దాసు చెప్పారు. అనంతరం ఒక వృద్ధురాలునీ సన్మానించి అందరికీ పండ్లు, మిఠాయిలు పంచి టీడీపీ సంక్షేమ వివరాలను తెలియజేసి తమ ఆనందాన్ని దాసు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావిశెట్టి ప్రసాద్, కూరాకుల చినబాబు, గొల్లపల్లి రాంబాబు, గాజుల వీరభద్రరావు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, వాసిరెడ్డి రమేష్, అత్తిలి పవన్ కుమార్, మందల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించిన వెంకన్న ఆలయం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:**కోనసీమతిరుమలవాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ఏడు ప్రదక్షిణలుచేసిస్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి సుప్రభాతసేవ,నీరాజనం మంత్ర పుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎటువంటిఇబ్బందులుతరతకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాసు, సూపర్నెంట్ శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎమ్మెల్యే చినరాజప్పను అభినందించిన బిజెపి నాయకులు



**సామర్లకోట,మేజర్‌న్యూస్:** పెద్దాపురంఅసెంబ్లీ నియోజక వర్గంలో కూటమి అభ్యర్థిగా పోటీ చేసి వరుసుగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పను బిజెపిరాష్ట్రఉపాధ్యక్షులు వేటూరి సూర్యనారాయణ రాజు, తదితరు బిజెపి నాయకులు సామర్లకోట మండలం అచ్చంపేటలోని క్యాంపుకార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగాకలిసిశుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అలాగే సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులురాజప్పను దుస్సాలువా,పూలదండలతో సత్కరించి అభినందించారు.

## ఆడబిడ్డ చదువుతో సమాజాభివృద్ధి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆడబిడ్డలంతా విద్యావంతులైతే సమాజం అభివృద్ధి చెందుతుందని సిడిపివో ఉష, మండల విద్యా శాఖధికారులు వై శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్యలు అన్నారు. సామర్లకోట పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో "భేటీ బచావో... భేటీ పడావో" కార్యక్రమం శనివారం జరిగింది. సిడిపివో ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈవో లు పాల్గొని అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకుని జ్ఞానాన్ని పొందటం ద్వారా సమాజం అన్నివిధాలా అభివృద్ధి పొందుతుందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుండటాన్ని వారు అభినందిస్తూ కేవలం బాలికలు మాత్రమే కాకుండా వివాహితులు, మహిళలంతా చదువుకుని సమాజం పట్ల ఎంతో కొంత పట్టుసాధించడం ద్వారా సమాజాభివృద్ధికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంకా పాఠశాల హెచ్ ఎం యు మీనా మాధురి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కువైట్ మృతులలో ఇద్దరు పెరవలి మండలంవాసులు

### -మృతుల కుటుంబాలకు
### ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం



**పెరవలి,మేజర్‌న్యూస్ :** కువైట్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన మృతులలో తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి చెందిన మొల్లేటి సత్యనారాయణ (44),అన్నవరప్పాడు గ్రామానికి చెందిన మీసాల ఈశ్వరరావు (46)గా గుర్తించామని పెరవలి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని అన్నారు. కువైట్ అగ్నిప్రమాదంలో చనిపోయిన పెరవలి మండలంలోని ఖండవల్లికి చెందిన సత్య నారాయణ 12ఏళ్ల క్రింద జీవనోపాధి కోసం వెళ్లినట్లు వారి కుటుంబ సభ్యులు చెప్తున్నారు అన్నారు. ఇదే ప్రమాదంలో మరణించినఅన్నవరప్పాడుకు చెందిన ఈశ్వరుడు పదేళ్ల కింద జీవనోపాధి కోసం కువైట్ వెళ్లారు అన్నారు. వీరు ఇరువురు ఓ సూపర్ మార్కెట్లో పనిచేస్తున్నారు అని బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో వీరిద్దరూ మృతి చెందినట్లు తెలియ వచ్చిందని ఆమె అన్నారు. వీరు ఇరువురు మృతి చెందడంతో ఖండవల్లి అన్నవరప్పాడు గ్రామాల్లో విషాదం నెలకొంది. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబీకులు కన్నీరుపెడుతున్నారు.వారికుటుంబ సభ్యుల కథనం ప్రకారంకువైట్‌లోని మంగ్‌ఫలో జరిగిన అగ్నిప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. తెలంగాణకు చెందిన మరో ముగ్గురు అగ్నికీలలు, దట్టమైన పొగను తప్పించుకునేందుకు భవనం పైనుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు అనితెలియ వచ్చింది అన్నారు. బుధవారం తెల్లవారుజామున జరిగినఈ ప్రమాదంలో 50 మంది మృతి చెందగా వారిలో ముగ్గురు ఆంధ్రులు అని వారిలో ఇద్దరు పెరవలి మండలానికి చెందిన వారిని సమాచారం వచ్చిందన్నారు. ఖండవల్లికి చెందిన మెల్లేటి సత్య నారాయణ12ఏళ్ల క్రితం జీవనోపాధి కోసం వెళ్లాడని అన్నవరప్పాడుకు చెందిన ఈశ్వరుడు పదేళ్ల కింద జీవనోపాధి కోసం కువైట్ వెళ్లారు. ఓ సూపర్ మార్కెట్లో పనిచేస్తున్నారు. బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో వీరిద్దరూ మృతి చెందడంతో గ్రామాల్లో విషాదం నెలకొంది. అధికారుల కథనం ప్రకారం జూన్ 14వ తేదీ శుక్రవారం కువైట్లో అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాలు కేరళరాష్ట్రంలోనికొచ్చి విమానాశ్రయానికి తీసుకువచ్చారని అక్కడినుండి జూన్ 15వ తేదీ శనివారం తెల్లవారుజామున విశాఖపట్నం విమానాశ్రయానికి తీసుకు రాగా పెరవలి రెవెన్యూ సిబ్బంది సివిల్ సప్లై డిటి అన్నవరప్పాడు ఖండవల్లి వీఆర్వోలు వెళ్లి మృతదేహాలను అందుకుని అంబులెన్స్‌లో తీసుకువచ్చి వారి వారి కుటుంబ సభ్యులకి అందచేయడం జరిగిందని మండల తహసిల్దార్‌డి.సుధ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు.

## అన్నా క్యాంటిన్‌లో మౌలిక వసతుల పరిశీలన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారులు ఆదేశాలు మరియు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సూచనల మేరకు పెద్దాపురం పురపాలక సంఘంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల అన్నాక్యాంటిన్‌లో మౌలిక వసతుల ఏర్పాటుపై మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పరిశీలించారు. దీనిలో భాగంగా క్యాంటిన్‌లో వాష్‌బేషిన్, కరెంటు, సిసి కెమెరా, ఫర్నిచర్, టోకెన్స్ పద్ధతి, టాయిలెట్స్ వంటి ఏర్పాట్లు పరిశీలించి తదనుగుణంగాఇంజనీరింగ్ అధికారులకు కమీషనర్ పలు సూచనలు చేశారు. ఆమె వెంట మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీ భద్రరావు మృతి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, గుడివాడ గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఇజియస్ ఉపాధి హామీ కూలీ మావూళ్ళ భద్రరావు (తండ్రి / సుబ్బారావు) శనివారం ఉదయం ఉపాధి హామీ పనులలో ఉండగా హఠాత్తుగా మరణించినట్లు ఏపిఓ రాజాబాబు తెలిపారు. వెంటనే సంఘటన స్థలానికి పంచాయతీ సెక్రటరీ భారతి, ఏపిఓ రాజాబాబు, వీఆర్వో కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్ కొండా శ్రీనివాస్ చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకుని, ఉన్నతాధికారులకు తెలియజేశారు. మృతుని కుటుంబానికి ఎన్‌ఆర్‌ఇజియస్ తరపున రూ.50వేలు ఎక్స్‌గ్రేసియా అందజేయడం జరుగుతుందని ఏపిఓ తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న రాష్ట్ర హెూం మంత్రి అనిత, ఎమ్మెల్యే సత్య ప్రభ





**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని దర్శనం కొరకు విచ్చేసిన, రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత, స్థానిక శాసన సభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా తొలిసారిగా మంత్రి పదవిచేపట్టిన వంగలపూడి అనితకు, ఆలయ ఈవో కే.రామచంద్ర మోహన్, వేద పండితులు, ఆలయ సిబ్బంది,కూటమినాయకులుఆలయమర్యాదలతోస్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేదవ ఆశీర్వచనంఅందించారు.మీడియాతో హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి పదవి పదవి ఇచ్చినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని, ప్రమాణ స్వీకారం ముందు శ్రీస్వామివారినిదర్శించుకోవాలనివచ్చిస్వామివారి దర్శించు కున్నాను అని, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని అన్నవరం సత్యనారాయణ స్వామి వారికి నమస్కరించుకున్నారని హెూమ్ మంత్రి అనిత తెలిపారు.

## కువైట్ అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రు. 5 లక్షల ఎక్స్గ్రేషియా అందించిన మంత్రి

### -వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నా
### -మంత్రి కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** కుటుంబ పోషణ కొరకు సుదీర్ఘ ప్రాంతానికి వెళ్లిన మన నియోజకవర్గ వాసులు మీసాల ఈశ్వరరావు, మొల్లేటి సత్యనారాయణ అగ్ని ప్రమాదానికి గురై మరణించడం చాలా బాధాకరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం మంత్రి కందుల దుర్గేష్ పెరవల్లి మండలం అన్నవరప్పాడు, ఖండవల్లి గ్రామాలకు వెళ్లి ఇటీవల కువైట్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం లో మరణించిన వారికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూమన నియోజకవర్గ వాసులు మీసాల ఈశ్వరరావు, మొల్లేటి సత్యనారాయణ కువైట్‌లో అగ్ని ప్రమాదానికి గురై మరణించడం చాలా బాధాకరమన్నారు. ఇక్కడ సరైన ఉపాధి అవకాశాలు లేవనే ఆలోచనతో సుదీర ప్రాంతమైన కువైట్ కు వెళ్లి కష్టపడే పని చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. ఇటువంటి తరుణంలో చిన్న వయసులోనే మరణించడం బాధాకరమన్నారు. ఇంకా వారి పిల్లల కూడా స్థిరపడలేని చిన్న వయసు గల వారన్నారు. వారి కుటుంబాలను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణిస్తే ఆ లోటును తీర్చలేనిదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున వెంటనే స్పందించి మరణించిన ఈ రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ప్రకటించిన ఎక్స్‌గ్రెషియాను ఒక్కొక్కరికి రు.5 లక్షల రూపాయల చొప్పున చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి కూడా మరో కొంత ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయమే కాకుండా వారి కుటుంబాలను నిలదొక్కుకునే విధంగా తరువాత రోజుల్లో కూడా తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఆ రెండు కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ ఆర్. కృష్ణనాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారి పందిరి రాట కార్యక్రమంలో పాల్గొన్న ఛైర్మన్, అసిస్టెంట్ కమీషనర్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపు రం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు సందర్భంగా శనివారం ఉదయం 8.30 గంటలకు అమ్మవా రి పందిరి రాట వేయు కార్యక్రమం లో దేవస్థాన వంశపారంపర్య ఛైర్మన్ దంపతులు చింతపల్లి బ్రహ్మాజీ, శేషరత్నం, దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యని ర్వాహ ణాధికారి సిహెచ్.రామ మోహనరావుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్ బియ్యాన్ని అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంటుంది..

### -ఎవరైనా అమ్మడం కొనడం చేసిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
### -రీజనల్ విజిలెన్స్ ఎస్.పి.కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎవ్వరైనా పి.డి.ఎస్ బియ్యాన్ని కొనడం, అమ్మడం చేస్తే సదరు అటువంటి వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని
రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం తూర్పు గోదావరి జిల్లాలోని రాజానగరం గ్రామములోని ఎన్‌హెచ్-16 రహదారిలో గల వాసవి ప్రియ పీకిల్స్ సమీపములోని వాహనం నంబర్ 0063 లో పి.డి.ఎస్ రేషన్ బియ్యం తో వెళ్ళుతుందన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయడం జరిగిందన్నారు, సదరు వాహనం నందు గల బస్తాలలో సుమారు 10,450 కేజీల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించటమైనది. సదరు పి.డి.ఎస్ బియ్యం ఏలూరు జిల్లాలోని పెదవేగి గ్రామమునకు చెందిన ఉప్పల ప్రకాష్, తండ్రి.. పాపారావు అను వారికి చెందినదని, పి.డి.ఎస్ బియ్యంను వాహన డ్రైవరు కొత్తపల్లి నాగరాజు, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా వారు ఏలూరు నుండి రాజానగరం మండలమునకు రవాణా చేయుచున్నారని తెలిపాడు. . సదరు పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 10,75,475/- లు విలువ గల 10,450 కేజీల పి.డి.ఎస్‌రేషన్ బియ్యం ను మరియు పైన తెలిపిన వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు, రాజానగరం వారు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సదరు పి.డి.ఎస్‌రేషన్ బియ్యంను అక్రమ రవాణా చేయుచున్న సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ బియ్యాన్ని అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందిని, ఎవరైనా అమ్మడం కొనడం చేసిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు శ్రీనివాసరెడ్డి, భార్గవ మహేష్, లోవరాజు, శివ, సి.ఎస్.డి.టి టి. దివాకర్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతులు అభిమానులు మొక్కుకున్న మొక్కులను శనివారం తీర్చారు. గత అనపర్తి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ తెలుగుదేశం పార్టీ తరఫున రామకృష్ణారెడ్డి కేటాయించిన అనంతరం కూటమిలో భాగంగా ఆ టికెట్ ను బిజెపికి కేటాయించడంతో ఏర్పడిన సందిగ్ధ సమయంలో రామకృష్ణారెడ్డి అభిమానులుగా ఉన్న రామవరం గ్రామానికి చెందిన సురేంద్ర రెడ్డి లావణ్య దంపతులు, అప్పారెడ్డి సుబ్బలక్ష్మి దంపతులు టికెట్, గెలుపు రామకృష్ణారెడ్డికి దక్కాలని మొక్కుకున్న మొక్కులను శనివారం రామకృష్ణారెడ్డి దంపతులు అమ్మవారికి చెల్లించుకున్నారు.అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మల్లిడి సురేంద్రరెడ్డి లావణ్య దంపతులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిచిన కారణంగా రామవరం చెరువు వీధిన వెలసియున్న శ్రీశ్రీశ్రీ దేవి అమ్మవారికి 108 కొబ్బరికాయలు మొక్కుకోవడం జరిగిందన్నారు.
అమ్మ వారి గుడిలో ఎమ్మెల్యే దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టించి మొక్కు తీర్చుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు రామవరం గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంస్కృతిక పునరుజ్జీవానికి అరసం కృషి

### - రాష్ట్ర అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక పునరుజ్జీవానికి ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కృషి చేస్తున్నదని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అన్నారు. ఆదివారం కాకినాడ పి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కాకినాడ జిల్లా ప్రథమ మహాసభలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయన శనివారం స్థానిక రామారావుపేటలోని ఎస్.టి.యు. (స్టేట్ టీచర్స్ యూనియన్) కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన రచయితల్లో చైతన్యం తీసుకువచ్చి సంస్కృతిక పునర్జీవానికి కృషి చేసేందుకు అన్ని జిల్లాల్లో అరసం శాఖలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులోభాగంగామూడుజిల్లాలుగాఏర్పడినఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికే తూర్పుగోదావరి,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో శాఖలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకి కేంద్రమైన కాకినాడజిల్లాలో అరసం శాఖను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.1936లోనే జాతీయ స్థాయిలో అభ్యుదయ రచయితల సంఘం అరసం ఏర్పడిందని, 1943లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అరసం ఆవిర్భవించి, లౌకిక ప్రజాస్వామిక భావజాల విస్తృతికి దోహదపడిందని వల్లూరు శివప్రసాద్ అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెరుకుపల్లి సింగారావు,తూర్పుగోదావరి జిల్లా అరసం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, మహాసభకన్వీనర్‌వేదుల శ్రీరామశర్మ(శిరీష), చింతపల్లి సుబ్బారావు, పత్సమట్ల సుబ్బరాజు, గుండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికా విద్య బంగారు భవిష్యత్‌కి నాంది




**సామర్లకోట,మేజర్‌న్యూస్:** బాలికా విద్యను ప్రోత్సహించడం ద్వారా కుటుంబ ప్రగతితో పాటు సమాజ ప్రగతి సాధ్యమవుతుందని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి2 పి.పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో నే డికి పోతా" అనే కార్యక్రమంలో భాగంగా బాలికా ఉత్సవ్ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎం యి ఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం పి ఎం మహా పోష న్,స్టూడెంట్స్ కిట్ ల ద్వారా అనేక సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తున్నదన్నారు.ప్రభుత్వ కా ర్యక్రమాలను వినూత్నంగా అమలు చేస్తున్న హెచ్ ఎం సాయి రామకృష్ణను అభినందించారు..మండల స్థాయి ప్రథమ స్థానం సాధించిన పి. హరిణి (579/600) తో పాటు మరో ఇద్దరు విద్యార్థులు కే దివ్య శ్రీ శాంతి, వి మీనాక్షి లను మెమెంటో లతో,పుష్ప గుచ్ఛాలతో ను బహుమతులతోనూ ఎం యి ఓ మరియు హెచ్ ఏం ల చేతులమీదుగా సత్కరించారు.సాయి రామ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా నెల రోజులపాటు నే బడికి పోతా అనే కార్యక్రమం లో ఈ రోజు విజయవంతమైన బాలికలను సత్కరించుట ద్వారా బాలికా విద్య ను ప్రోత్సహించడం అనే కాన్సెప్ట్ ఇచ్చారని ,దానికి గాను పట్టణం లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన తమ విద్యార్థులను సత్కరించడం జరిగిందన్నారు.ఉపాధ్యాయుల సమిష్టి కృషి తో ఎన్ ఏం ఎం ఏస్ వంటి ప్రతిష్టకర స్కాలర్షిప్ లు తమ విద్యార్థులు ప్రతి ఏటా సాదిస్తున్నట్లు తెలిపారు.తమ పాఠశాల పి. ఎం శ్రీ పాఠశాల గాను ,సీ బి ఏస్ యి పాఠశాల గాను గుర్తింపు పొందిందని,తమ పిల్లలను చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో టీచర్లు వి రాజు ,జి గోవిందు,కే అరుణ ,కే వి వి సత్య నారాయణ,తాళ్లూరి వైకుంఠం , ఏ ఎల్ వి కుమారి,కే శ్రీనివాస్, డి వి ఆర్ ఎన్ వల్లి ,శ్రీవల్లి,పేరెంట్స్ పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
16 జూన్ 2024


# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## - ఇ.ఇ. ప్రభాకర్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం టిడ్కో విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు మరియు వార్షిక మరమ్మత్తులలో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కెవి పెద్దాపురం టిడ్కో విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే ఆదిత్య ఫీడరు మరియు టిడ్కో ఫీడరు గల ఏరియాలలో ఏడిబి రోడ్డు ఫేజ్2 ఇండస్ట్రియల్ పార్కు నుండి ఆదిత్య కాలేజ్ వరకు ఫేజ్2 ఇండస్ట్రియల్ ఏరియా సూరంపాలెం రోడ్డు జగనన్న కాలనీ ఏరియా, పెద్దాపురం-ఆనూరు అగ్రికల్చర్ లైను, బృందావన్ కాలనీ, వాలుతిమ్మాపురం రోడ్డు, పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎస్.డి.ఎస్.ప్రభాకర్ (ఆపరేషన్, ఎపిఇపిడిసిఎల్) ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి



**రాజవొమ్మంగి,మేజర్ న్యూస్ :** మండలంలోని లాగరాయి గ్రామానికి చెందిన వ్యక్తిశుక్రవారం పిడుగు పడి వ్యక్తి మృతి చెందడం జరిగింది. మండలంలోని లబ్బర్తి గ్రామ సమీపంలో వర్షం వస్తుందని చెట్టు కింద ఆగిన వ్యక్తిపై పిడుగు పడి మృత్యువాత పడ్డాడు. లాగరాయి గ్రామానికి చెందిన కొర్ర నాగబాబు (30), పెంటకోటదేవ కిరణ్ (23) లు ఏలేశ్వరం నుంచి లాగరాయి వస్తుండగా లబ్బర్తి గ్రామ సమీపంలో పిడుగుపడడంతో నాగబాబు మృతి చెందగా, కిరణ్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. కిరణ్‌ను లాగరాయి ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

# గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దారపురెడ్డి తాతాజీ రావు, కాకినాడ అర్బన్ ప్రెసిడెంట్ పెయ్యల సతీష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు భాషా పేర్కొన్నారు.
గ్రామ సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దారపురెడ్డి తాతాజీరావు, కాకినాడ అర్బన్ ప్రెసిడెంట్ పెయ్యల సతీష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు భాష పేర్కొన్నారు. శనివారం కాకినాడలో కాకినాడ సిటీ ఎంఎల్ఏ శ్రీ వనమాడి కొండబాబుని వారి స్వగృహము నందు మరియు చల్ల ఫంక్షన్ హాల్‌లో కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ను గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి సన్మానించారు. ఇటీవల కాకినాడ సిటి ఎమ్మెల్యేగా ఎన్నికైన వనమాడి కొండబాబుని మరియు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌ని మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డిఎస్సి పైన పెట్టడం జరిగిందన్నారు. ఉద్యోగులకు సంబంధించి టిఏ, డిఏ లు సకాలంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.
అదేవిధంగా గ్రామ సచివాలయ సిబ్బందికి సంబంధించి యూనిఫారం తొలగించే విధంగా వెసులుబాటు కల్పించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షులు ఈశ్వర రాయుడు, అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌లు స్నేహ సుప్రజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. స్వామివారిని పుష్పాలతో అత్యంత వైభవంగా అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,85,020/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.52,591/-లు, కేశఖండన ద్వారా రూ.7,360/-, తులాభారం ద్వారా రూ.400/-, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.36,540/- వెరశి రూ.3,81,911/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదంపంపిణీచేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈకార్యక్రమంలోవేదపండితులుపెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కరోనా కష్టకాలంలోనూ ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం వైసీపీ క్యాంపు కార్యాలయంలో మాజీ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ తరువాత స్పష్టమైన మెజారిటీ కూటమి సాధించింది. రాజ్యాంగం మీద మాకు విశ్వాసం ఉందని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చామని . రెండేళ్లు కరోనా తో పోరాడిన సందర్భం మరువరాదని తెలియజేశారు. ఐదేళ్లు పూర్తి స్థాయిలో కార్పొరేట్ విద్య ద్వారా దోచుకుంటున్న తరుణంలో దానికి ధీటుగా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పు తీసుకొచ్చాము. ప్రజలు సంక్షేమ పథకాలు ద్వారా సంతృప్తితో ఉన్నారని అనుకున్నాం కానీ ప్రలోభాలకు గురి అవుతారని అనుకోలేదు. సంక్షేమ పథకాలు ద్వారా ఏడాదికి 70వేల కోట్లు ఇచ్చేస్తూ ప్రభుత్వాన్ని అప్పుల పాలు అయిపోతుందని ఆరోపణలు చేసిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు అంతకుమించి హామీలు ఇచ్చారు. వాలంటీర్లను నానా మాటలు అని మేము వస్తే 10వేలు ఇస్తామని ప్రలోభ పెట్టారు. అంత మాత్రాన ఏమి అయిపోలేదు. ప్రజల కోసం మేమెప్పుడు పోరాడుతూనే ఉంటాం అని కొట్టు సత్యనారాయణ అన్నారు. 2019లో ప్రతిపక్షం నుండి అధికారంలోకి వచ్చినా మేము విర్రవీగాలేదు, దాడులు చేయలేదు, కక్ష సాధింపు చర్యలు చేయలేదు. మాధవరంలో వైసీపీ నాయకుడు గడ్డివాములను జనసేన కార్యకర్తలు పెట్రోల్ పోసి నిప్పటించారు. మాధవరం, జగన్నాధపురం, జగ్గన్నపేట తదితర గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు నాయకులు గ్రామ సచివాలయాలు, శిలాఫలకాలు విరగొట్టి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటువంటి కార్యక్రమాలుకూటమిసభ్యులకుతగదనిసూచించారు.ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, కర్రీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలో వున్న రక్షిత మంచినీటి సరఫరా విభాగాన్ని, సమ్మర్ స్టోరేజి ట్యాంక్, హెడ్ వాటర్ వర్క్సుఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కాలువలకు కొత్తగా నీరు విడుదల చేసినందున బ్యాక్టీరియా రాకుండా, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, మున్సిపల్ డిఈ,సానిటరీ ఇన్స్పెక్టర్, ఏఈలతో పాటు కౌన్సిలర్లు బొమ్మిడి సూర్యకుమారి,కొప్పాడి కృష్ణవేణి,తోట అరుణ తదితరులు పాల్గొన్నారు.

## 20న హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుకు అడ్మిషన్లు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములకు చెందిన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ లోని వెంకటగిరిలో గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజి నందు డిప్లొమా కోర్స్ నందు ఈనెల 20వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుంది. ఈ విషయాన్ని జిల్లా హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్స్ అధికారి రఘునంద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు,ఇతరవివరములుకొరకు www.iihtv-gr.com వెబ్సైటులేదా9441795408,9866169908, 9010243054 నంబర్లకు సంప్రతించాలని రఘునంద తెలియజేసారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

**టి.నరసాపురం, మేజర్ న్యూస్:** బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని విద్యా శాఖాధికారులు టిరామ్మూర్తి, ఎస్ కళ్యాణి తెలిపారు. 'నేను బడికి పోతా' కార్య క్రమంలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన సెంటర్ వరకు పిల్లలందరూ బడిలో వుండాలి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను బడికి పోతా కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి జులై 12వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.బడి బయట పిల్లలు లేని గ్రామాలుగా ప్రకటించ డమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సిఆర్పీలు,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం అభినందనీయం

**తణుకు,మేజర్‌న్యూస్:**అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పదని నిరుపేద విద్యార్థులకు మరింత విద్య అభ్యసించేందుకు పేదరికం అడ్డు కాకూడదని కృష్ణ బలిజ సేవాసమితి ఆధ్వర్యంలో తణుకులో నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతుందని మిత్రుడు ద్వారా సమాచారం అందుకొని స్వయంగా తణుకు వెళ్లి సహాయం అందించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ క్యాంపు కార్యాలయంలో గంటా త్రిమూర్తులు సౌజన్యంతో ఎండమాని గౌరీ కుమారులు ఏడో తరగతి, రెండో తరగతి చదువుతున్న చంద్రమౌళి సాయి మందన్, అమరేశ్వర్‌కు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ చేతులమీదుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# పేదలకు తొలుత పింఛన్లు ఇచ్చింది ఎన్టీఆర్

## -అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
## -చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**పెదపూడి, మేజర్ న్యూస్ :** నిరుపేద వృద్ధులకు తొలి సారిగా పింఛన్లు ప్రవేశ పెట్టింది అన్న ఎన్టీరామారావేనని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పెన్షన్లు రూ. 4 వేలకు పెంపు పై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పెదపూడిలో పెన్షన్ దారులు కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్థానిక తెదేపా, జనసేన, భాజపా నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వృద్ధులకు అండగా ఉండేందుకు, వారికి భరోసా కల్పించేందుకు తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావుపింఛన్లు ప్రవేశ పెట్టారన్నారు. ఆ పింఛను చంద్రబాబు నాయుడు 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక్కసారిగా రూ. వెయ్యి పెంచారన్నారు. అనంతరం 2018లో రూ. 2వేలు పెంచారన్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్రెడ్డి రూ.3వేలు ఇస్తానని దశలవారీగా పెంచి పింఛనుదారులను దగా చేశాడన్నారు. ఇపుడు రూ.4వేలు చేస్తానని అది కూడా ఏప్రిల్ నెల నుంచే ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే చెందిందన్నారు. వచ్చే జులై నెలలో గత మూడు నెలలు రూ. వెయ్యి, జులై నెల రూ. 4వేలు కలిపి మొత్తం రూ.7వేలు ప్రతి పింఛను దారునికి అందిస్తామన్నారు. దీంతో సంక్షేమం, అభివృద్ధిని పూర్తి స్థాయిలో చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పెదపూడి మండలంలో ప్రధానంగా రైతులు సాగునీటి ఎద్దడిన ఎదుర్కొంటున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వం నిర్వాకంతో పంటకాలువలు పూడుకుపోయాయన్నారు. వాటిని అధికారుల ద్వారా పరిశీలించి ప్రతి చివరి గ్రామానాకి సాగునీరందించే బాధ్యత తీసుకుంటామన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు ఓపికతో ఉండాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అరాచకాలు ప్రతిదానికి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నా గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండి ప్రజల్లో ఉంటానన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచి కలవల కృష్ణమూర్తి, తెదేపా నేతలు పుట్టా గంగాధర చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, జుత్తుక సూర్యకుమారి, జనసేన నాయకులు ఆర్. నాగు, వీరాస్వామి, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం వెళ్లి దేశం కానీ దేశంలో దుర్మరణం



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లి అక్కడ అనారోగ్యం పాలవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించి మూడు నెలలు అయినప్పటికీ మృతదేహం ఇండియా రాకపోవడంతో కుటుంబ సభ్యుల పోరాటం ఫలించి జూన్ 14వ తేదీ శుక్రవారం సౌదీ నుండి మృతదేహం రాకతో ఆ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లకులవారిపాలెం గ్రామస్తులు చోడ బత్తుల విజయ రాజు వయసు 40 ఈయనకు భార్య ఇద్దరు కుమారులు ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లి పని ఒత్తిడి వల్ల అనారోగ్యం పాలై అక్కడ మరణించడం జరిగింది అని విజయరాజు భార్య నర్సవేణి మేజర్ న్యూస్ కు తెలియజేశారు. సౌదీ అరేబియ నుండి బాడీని తీసుకురావడంలో నలాకులవారి పాలెం గ్రామ సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వరరావు పెరవలి మండలం లైన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ సలాది ఉదయ భాస్కరరావు జిల్లా లయన్స్ గవర్నర్ కైండ్ నెస్ సొసైటీ అధ్యక్షులు గట్టిం మాణిక్యాలరావు బిజెపి నాయకులు గంగుల మురళీధర్ రెడ్డి లు కృషి చేయటం వలన ఈ రోజుకు మృతదేహం ఇండియా వచ్చిందని ఆమె తెలియజేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఇద్దరు కుమారులతో తమ కుటుంబం ప్రస్తుతం జీవనాధారం కోల్పోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆమె కోరారు.

## జగ్గంపేట నియోజకవర్గం ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రావులమ్మ నగర్ లోని క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట నియోజకవర్గం లోని ఇంజనీర్లు, ప్రాజెక్టు డి ఈ గంగాధర్ ఈఈ మల్లికార్జునరావు, డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణ రావు, గ్రామస్థాయి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కిర్లంపూడి మండలం సోమరాయణంపేటలో రైతు భరోసా కేంద్రం పూర్తి కాకుండా బిల్లులు చేయించిన దానిపై దానికి సంబంధించిన జేఈ, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ప్రశ్నించి దానిపై సమగ్ర విచారణ కావాలని కోరారు. ఇప్పటివరకు ఇంజనీరింగ్ వ్యవస్థ మండల స్థాయి వరకు ఉండేదని ఇప్పుడు గ్రామస్థాయి వరకు ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల నుంచి గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రైన్లు, కచ్చా డ్రైన్ల పనులపై పూర్తిగా అవగాహన తెచ్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఓ లెక్క ఇప్పటినుంచి ప్రతి ఒక్కరు వర్కులపై పూర్తి అవగాహనతో పనులు చేయించాలని లేదంటే ఇక్కడ నుండి వేరేచోటకు వెళ్లిపోవచ్చని ఆయన అన్నారు. 15 రోజుల్లోగా మీ పరిధిలోగల రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ క్లినిక్ లు రోడ్లు వంటి పనులపై పూర్తి అవగాహన తెచ్చుకోవాలని అప్పుడు మళ్ళీ మరొక సమీక్ష ఏర్పాటు చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, కన్నబాబు, కందుల చిట్టిబాబు, పైడిపాల సూరిబాబు, అడబాలభాస్కర్ రావు, అడబాల ఆంజనేయులు, పాలకుర్తి ఆదినారాయణ, జంపన సీతారామచంద్ర వర్మ, పాఠం శెట్టి మురళీకృష్ణ, బస్వా చిన్న బాబు, కుర్ల చినబాబు, కాకిలేటి రాయుడు పాల్గొన్నారు.

# పట్టణంలోని పారిశుధ్యంపై దృష్టి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మారింది. ఇప్పటివరకు వైకాపా ఆధీనంలో ఉన్న కొవ్వూరు మున్సిపాలిటీలో టిడిపి జనసేన బిజెపి పార్టీలు భాగస్వామ్యం అయ్యాయి. ఈ నేపధ్యంలో జనసేనకు చెందిన యువనాయకత్వం పట్టణంలోని పారిశుధ్యంపై దృష్టి సారించింది. ఈ నేపథలో పట్టణ జనసేన అధ్యక్షులు దేగల రాము ఆధ్వర్యంలో యువనాయకులు గంగ మల్ల స్వామి, తొర్లపాటి చంద్రశేఖర్, మహమ్మద్ బహుదూర్, వర్రే బాబిలుతాము ఉంటున్న రెండవ వార్డ్ శానిటేషన్ పై దృష్టి సారించారు దీనిలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ని కలిసి తమ వార్డులోని శానిటేషన్ పరిస్థితిని వివరించారు దీంతో స్పందించిన ఆయన మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను గ్యాంగ్ వాఆర్ పేరుతో అదిరి సంఖ్యలో కార్మికులను పంపించి వార్డు మొత్తాన్ని శుభ్రం చేయించారు. దీంతో అధికార మార్పిడి ఫలితం తమ వార్డులో కనిపిస్తోందని వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు దేగల రాము మాట్లాడుతూ ప్రతి వార్డులోనూ తమ మూడు పార్టీల ఆధ్వర్యంలో పారిశుద్ధంపైదృష్టిసారించిసమస్యలను పరిష్కరించడా నికి కృషి చేస్తామన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారంగరిష్టంగాపరిగణించబడుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి అన్నారు.తల్లిదండ్రులు లేదా అధ్యాపకులు చేసే చిన్న పొరపాటు కూడా పిల్లల అభివృద్ధికి ఆటంకం అవుతుంది. తల్లిదండ్రులు అధ్యాపకుల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉంటే విద్యార్థుల అభివృద్ధి సుగమమవుతుంది అన్నారు ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి. స్థానిక సెయింట్ థెరెసా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలలో బీఎస్సీ వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి విభాగం వారు నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులతో విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా వారి బలహీనతలను కూడా తెలుసుకోవడానికి ఇదొక అవకాశం అన్నారు.విద్యార్థుల సంక్షేమం తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల సమిష్టి కృషి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి విభాగాధిపతి డాక్టర్ బిబిఆర్‌జి విజయలక్ష్మి గత విద్యా సంవత్సరంలో విద్యార్థినులు పాల్గొన్న వివిధ కార్యక్రమాలు, కళాశాల పాఠ్యాంశాలు, పాఠ్యాంశేతర కార్యక్రమాలలో విద్యార్థుల పాత్రను గురించి తల్లిదండ్రులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.అనంతరం విద్యార్థుల అభివృద్ధికై తల్లిదండ్రులు చేసిన సూచనలను వారి విలువైన అభిప్రాయాలను తెలుసుకున్నారు. తల్లిదండ్రులు క్షేత్ర పర్యటనలు పరీక్షల విధానాలపై కొన్ని సూచనలు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ, విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, తల్లిదండ్రుల సూచనలను స్వీకరించి తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిస్టర్ మరియ క్రిస్టియా, కంట్రోలర్ ఆఫ్ఎగ్జామినేషన్స్ సిస్టర్ఎంసుశీల, వివిధ విభాగాధిపతులు, వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి విభాగం వారు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 62 మందికి ఉద్యోగాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయము, నేషనల్ కెరీర్ సర్వీసు (ఎన్.సి.యస్.),ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్ వెల్, ఏలూరు వారి సంయుక్త ఆధ్వర్యములో శనివారం సెట్ వెల్ కార్యాలయము, కలక్టరేట్ కాంపౌండ్, ఏలూరు నందు జాబ్ మేళా జరిగింది. ఈ జాబ్ మేళా నందు స్పందన స్ఫూర్తి ఫైనాన్సు, మోహన్ స్పింటేక్స్ యస్.బి.ఐ. లిఫ్ లిమిటెడ్, సేల్కాట్ మొబైల్స్ కంపెనీల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. 205మందినిరుద్యోగయువతి,యువకులు హాజరయ్యారని జిల్లా ఉపాధి కల్పనాధికారి మధుభూషణ రావు,సెట్ వెల్ ముఖ్యకార్యనిర్వాహణాధికారియం.డి.హెచ్.వెంహారాజ్ తెలియజేసారు .ఈజాబ్‌మేళాకు 205మంది నిరుద్యోగయువతి ,యువకుల ఇంటర్వ్యూలుకు హాజరుకాగా62మంది ఎంపికయ్యారని తెలిపారు.ఈ జాబ్ మేళ కార్యక్రమములో నేషనల్ కెరీర్ సర్వీసు జిల్లా కోఆర్డినేటర్ జి. ప్రవీణ్ కృష్ణ, వి వరలక్ష్మి, ఇ.ఒ వెకేషనల్ గైడెన్స్ కోర్స్, సెట్ వెల్ మేనేజర్ పి.వి.యన్ . సత్యనారాయణ, పర్యవేక్షకులు కె.జె.కెన్నెడి, పసుపులేటి ప్రసాద్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధనా స్థానంలో శిక్షణ,సందర్శన కార్యక్రమం

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానంనందు శనివారం శిక్షణ, సందర్శన నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి డా.డి.శ్రీనివాస్ సహాపరిశోధనా సంచాలకు లు అధ్యక్షత వహించారు. జెడ్. వెంకటేశ్వర రావు జిల్లా వ్యవసాయ అధికారిముఖ్యఅతిథిగా విచ్చేసారు.డా.డి.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గత 5,6,7వ తేదీలలో 1750 క్వింటాళ్ళ ఎం.టి.యు రైస్ 1318 రకాన్ని రైతులకు సరఫరచేసామని, దానిలో సుమారు 82.5 క్వింటాళ్ళు పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ శాఖకు గ్రామీణవిత్తనపథకం కోసం సరఫరాచేసినట్టుగా తెలియజేశారు. దీనితోపాటూ ఎం.టి.యు 3626 రకం 5.0 క్వింటాళ్ళ బ్రీడర్ విత్తనాన్ని కూడా రైతులకు సరఫరచేసామని తెలిపారు.2024-25 పంటకాలంలో శాస్త్రవేత్తల బృందాలను ఏర్పాటుచేసి రైతులుపొలాలనుసందర్శించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలోఅధికమోతాదులో రసాయన ఎరువులు వినియోగిస్తున్న నేపధ్యంలో ప్రతీ వ్యవసాయ డివిజన్ లో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గత దాళ్వా లో రైతులు ఎదుర్కొన్న తెల్లదోమ, జింక్ లోపం, బాక్టీరియా ఆకు ఎండు తెగుళ్ళపై వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. డా.టి.శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త (వరి) మాట్లాడుతూ వచ్చే సంవత్సరానికి సార్వాలో 2, దాళ్వా లో ఒక సన్న గింజ రకాన్ని చిరు సంచిగా అందించడం జరుగుతుందని తెలిపారు.ఆచంట గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు నెక్కంటి సుబ్బారావును ఘనంగాసత్కరించారు.